ఈనాడు
epaper.eenadu.net

# ప్రతి ఒక్కరికి జీవిత బీమా తప్పనిసరి

**గాంధారి, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరికి జీవిత బీమా తప్పనిసరి అని ఐకేపీ డీపీఎం శ్రీనివాస్, ఆర్‌బీఐ డైరెక్టర్ సీజీఎం చిన్మయ్‌కుమార్ అన్నారు. మండలంలోని గండివేట్ రైతువేదికలో కెనరా బ్యాంక్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులతో బుధవారం 'గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం'పై అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎంజేడీవై, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై బీమా తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబ ఆర్థికాభివృద్ధికి రుణాలు తీసుకొని వాటిని సకాలంలో చెల్లించాలన్నారు. పొదుపు చేయడం, బకాయిలు చెల్లించడం సురక్షిత జీవిత బీమా కలిగి ఉండటం అత్యవసరమని పేర్కొన్నారు. ఆర్‌బీఐ జీఎం శ్రీపద్‌రావు, ఏజీఎం రాములు, సీజీఎం హెచ్‌వోబీ చంద్రశేఖర్, హైదారాబాద్ సర్కిల్ జీఎం కళ్యాణ్ ముఖర్జీ, నిజామాబాద్ రీజినల్ హెడ్ వినోద్‌బాబు, గండివేట్ కెనరా బ్యాంక్ మేనేజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



**జన సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఆర్‌బీఐ డైరెక్టర్ సీజీఎం చిన్మయ్‌కుమార్, ఐకేపీ డీపీఎం శ్రీనివాస్**

Date : 21/08/2025 EditionName : TELANGANA( KAMAREDDY ) PageNo :